# కొత్త చీర

"ఏమండీ ఈ చీరె బావుందా" ఉత్సాహంగా ప్రశ్నించింది సుజాత సుధాకర్‌ని.

"బాగానె ఉంది" అన్నాడు సుధాకర్ పొడిగా అతని పొడిగా సమాధానంతో సుజాత ఉత్సాహం కాస్తా నీరు కారిపోయింది.

"పద పద టైం అవుతుంది" అంటూ శ్రీమతిని తొందరచేస్తూ ఇలు కదిలాడతడు. చేసేదేమిలేక అతన్ననుసరించి సుజాత. టికెట్స్ తీసుకుని థియేటర్‌లోకి అడుగు పెట్టేసరికి న్యూస్ మొదలెట్టారు. దార్లో కూడ ఇద్దరూ పెదవి కదిపి ఏమి మాట్లాడుకోలేదు. న్యూస్ మొదలవడంతో ఎవరి సీట్లలో వారు సదుకున్నారు

తెరమిద బొమ్మలైతే కదలాడుతున్నాయి కాని సుధాకర్ మనస్సక్కడలేదు. ఇవి తమ వివాహమైన తొలిరోజులు. ఆ తొలిరోజుల్లో వచ్చిన భార్య మొట్టమొదటి పుట్టినరోజిది. అయితే ఈరోజు కూడ తనామెకి ఏమి బహూకరించలేదు ఈ రోజు కోసమని ఆమెకోసం ఒక చీరె ఒక ఫ్రెండ్‌వద్ద ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో తీర్చే విధంగా తెచ్చాడు. కాని తన ఆర్థిక పరిస్థితిని అర్థంచేసుకుంది. కాబట్టి ఆ చీరెని మృదువుగానే త్రోసిపుచ్చింది సుజాత. "నేనీ నైలెక్స్ చీరెలు కట్టనండి బాబు, అస్తమానూ జారిపోతూ చికాకుగా ఉంటవి ఓ శ్రీవారు నా పుట్టినరోజు కోసమని మిరేమి హైరానా పడవద్దు కానినా దగ్గర ఓ కొత్తకోక వుంది లెండి మొన్న ఇంటికి వెళ్ళినప్పుడు అమ్మ ఇచ్చింది ఇంకా కట్టలేదుగా" అంది సుజాత.

"అదికాదు సుజా. అతనేమనుకుంటాడు దాన్ని తిరిగి ఇచ్చేస్తే" అన్నాడు తను నాన్చుతూ.

"అబ్బా ఏమి అనుకోడు లెద్దురూ. అతనికి చెప్పండి మా ఆవిడ నైలెక్స్ చీరెలు కట్టదని అనుకొంటె అనుకోనివ్వండి ఇందులో మునిగిపోయేదేముంది. మీరేమైన అనుకొంటె నేను ఉన్నమాట చెప్తున్నాను. అప్పుచేసుకొని కొత్తకోక కట్టుకునేకన్నా ఉన్నవాటితోనే తృప్తి పడితే సౌఖ్యసంతోషముగా ఉంటది. మీరుకూడ ఇక అట్టే తర్కించక ఈ విషయాన్ని ఇక్కడితో ఆపేయ్యండి" అంటూ సంభాషణ తుంచేసిందా రోజు.

ఆఖరికి ఆమె పంతమే నెగ్గింది. కాస్త ఆలోచించాక తనకి కూడ ఆమె మాట సబబేననిపించింది. ఆ కోక ఫ్రెండ్ కిచ్చేస్తూ శ్రీమతికి నచ్చలేదని చెప్పడంతో అతను కూడ ఎక్కువ తర్కించలేదు. అలా ఆ ఘట్టమైతే ముగిసింది కాని తనకే మనస్సంగీకరించలేదు. తను పెళ్ళిచేసుకుని తప్పుచేసాడు ఒక ఆడపిల్ల కోర్కెలని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తున్నాడా? ఇవే అనుక్షణం తన్ని వెంటాడుతున్న ప్రశ్నలు. హాల్లో నవ్వుల

రాధికాదేవి

కలకాలం వినబడేసరికి ఉలిక్కి పడి ఆలోచనలు మానుకొని దృష్టిని తెర పైన నిలపడానికి ప్రయత్నం చేసాడు సుధాకర్.

*

సుధాకర్ పరిస్థితికి ఏ మాత్రం తీసిపోలేదు సుజాత. ఆమె మనో ఫలకంలో కూడ అదే సంఘటన మెదులుతున్నది. భర్త అంత పౌరుషంగా జవాబిచ్చాడంటే అతని మానసిక సంఘర్షణ తన కర్థం కానిది కాదు. పెళ్ళయిందగ్గర్నుంచి గమనిస్తూంది తను చిన్న సంఘటనకే, చిన్న విషయానికే కదిలిపోతుంటాడాయన. అందుకే తనుచాల జాగ్రత్తగా మెలుగుతుంది కూడాను. ఒకవేళ తను ఆయన తెచ్చిన చీరెను తిరస్కరించి ఆయన అభిమానం దెబ్బ తినేలా ప్రవర్తించలేదు కదా. కొంపతీసి ఆయన వాలకం చూస్తుంటే అదేవిషయం ఆలోచిస్తున్నట్లు కనబడుతుంది. ఎలా ! ఈయనకి నచ్చచెప్పాలి పరిస్థితులు గమనించక గొంతెమ్మ కోరికలు పెంచుకునే కన్నా పరిస్థితుల కనుగుణంగా కోరికలకి ఆనకట్ట కట్టుకుంది తను ఈ కరువు కాలములో తమ సంపాదన ఏమూలకి. తమది ఉమ్మడి కుటుంబం. కొంతైతే కష్టమో, నిష్ఠూరమో అందరం కలసి భరిస్తున్నాము అన్ని ఖర్చులు పోను డబ్బు బొటాబొటిగా మిగులుతుంది. ఒక్కోసారి మరీ బోర్ గా ఉండి ఏ పిక్చర్ కైనా వెళదామన్నా చేతిలో చిల్లిగవ్వ ఉండదు అల్లాంటప్పుడు ఎవరు మటుకు ఏమి చేయగలరు. తన మనసులో ఉద్వేగం అలాగే అణచి వేసుకుంటుంది కాని. ఆయనలో ఇన్ ఫిరియారిటీ కాంప్లెక్స్ ప్రవేశించింది. తను భార్యని సుఖ పెటకం లేదని

అసలు ఆయన్ని అనడానికి కూడ లేదు. పని చేయించుకోవడం తెలిసిన ప్రభుత్వానికి ప్రజలు అవసరాలకి సరిపడేంత జీతం డబ్బులు ఇవ్వాలన్న విషయం తెలియదు తమ పెళ్ళయి అప్పుడే నాలుగు నెలలు దాటింది "జీతాలు పెంచుతాము సంప్రతింపులు జరుపుతున్నాము" అంటూ కాలమైతే గడుపుతున్నారు కాని ఇంతవరకు ఎల్లాంటి ఫలితము కనిపించలేదు. ఇది నమ్ముకుని మా లాంటి ఎన్నో కుటుంబాలు ఆశల వల్లరిని పెంచుకుంటున్నాయో కదా

"సుజా" భర్త పిలుపువిని పరిసరాలు గుర్తించి అతని వైపుకి తిరిగిందామె

"ఏమిటి ఆలోచిస్తున్నావు" సుధాకర్ ప్రశ్న

"అబ్బె ఏమి లేదండి" అంటూ తెరపైన దృష్టి నిగిడ్చింది.

* *

భోజనాలు ముగించి శయ్యను చేరారిద్దరూ.

"అబ్బబ్బా ఏమిటండీ బాబూ మీ ఆలోచన. ఇందాక నన్నన్నారు కదా ! మీరు చేస్తున్న పనేమిటి" అంది సుజాత

"సారి సుజా ఇందాక నువ్వెంతో ఉత్సాహంగా నా దగ్గరికి వచ్చినా నిన్ను నిరుత్సాహ పరచాను కదూ !" అన్నాడు సుధాకర్ బాధగా

"మళ్ళీ మొదలెట్టారా పాఠం. ఎంత సేపు ఇదే ఆలోచనా ! ఏమిటి మీకు. నాకేమయ్యిందండి నేను సంతోషంగా, సరదాగానే ఉన్నానంటే ఓ పట్టాన వినిపించుకోరేం" కాస్త విసుగుదల మేళవించి అంది సుజాత.

"ఓ మై స్వీట్ హార్ట్ వెరీ వెరీ సారి కాని ఏదీ ఓ చిన్న నవ్వు నవ్వేదూ" భార్యని దగ్గరగా తీసుకుని చిలిపిగా అడిగాడు సుధాకర్

అతని పలుకులతో సన్నగా పెదవిపై విరిసిన చిరునవ్వు అతని మాటలు పూర్తయ్యే

వరికి పెదిమల మధ్య బిగించి కొంటెగా శ్రీవార్ని వర్ణిస్తూ "అబ్బా ఎంతా! మీరు అడిగినపుడు నవ్వడానికి కాదన్నప్పుడుమాన దానికి నే నేమైనా బొమ్మననుకున్నారేమిటి" అంది

ఆమె కొంటె తనాన్ని గ్రహించిన సుధాకర్ "నిన్ను నవ్వించడ మెలాగో నాకు తెలుసులే" అంటూ కిత కితలు పెట్ట బోయాడు అతని చేతుల నుంచైతే తప్పి కుంది కాని వస్తున్న నవ్వును ఆపలేక కిల కిలా నవ్వేసింది సుజాత. పువ్వులా నవ్వుతున్న భార్య అందానికి ముగ్ధుడై అలరిస్తున్న సుధాకర్ తనూ ఆమె నవ్వుతో జత కలిపి,

"ఎలాగైతే నేమి నువ్వే ఓడిపోయావు" అన్నాడు పెంకిగా.

"సరేలెండి బాబూ నేనే ఓడిపోయాను కాని నన్ను పడుకోనిస్తారా" అంది అతని ప్రక్కన చోటు చేసుకుంటూ. తేలిక పడ్డ మనస్సులతో ఒకరిలో ఒకరు ఒదిగిపోయి వెచ్చగా నిద్రకుపక్రమించారు.

• • •

ఆ రోజు డ్యూటీనుంచి వస్తూనే ఉత్సాహంగా ఉన్న భర్త వాలకం కనిపెట్టి నవ్వుతూ ఎదురు వెళ్ళింది సుజాత. అమాంతంగా ఆమెని రెండు చేతుల మధ్య ఎత్తి మంచం పైన కుదేసి, "మనకి జీతాలు పెరిగాయి రాణీ" అన్నాడు తెచ్చుకుంటున్న ఉత్సాహంతో.

పెళ్ళాం మీద ప్రేమ ఎక్కువైనపుడు ఆమెనలా ముద్దుగా పిలుచుకోవడం అతనికి అలవాటు

"మీ జీతాలెమోకాని నా నడుం విరిగింది బాబూ" గోముగా గునిసింది సుజాత.

"ఎందుకు" కంగారుగా ప్రశ్నించాడు అతను.

"ఎందుకేమిటి అమాంతంగా కుదేసారు నేను మనిషననుకున్నారా! మరేమైనా అను కున్నారా!" అంది.

"ఓ అదా! వెరీ వెరీ సారి మేడమ్. ఈసారి ఈ సుకుమారిని సున్నితంగా కుదేస్తాను కాని మనకి పెరిగిన జీతాల ఎరియర్స్ రెండూ మూడు నెళ్ళకి కలిపి దగ్గర దగ్గర ఐదారు వందలు రావచ్చు ఇహ శ్రీమతి గారికి ఏమేమి కావాలో కోరుకోవచ్చు" అన్నాడు.

"నా కోరికల లిస్టు తరవాత విందువు కాని నాకాకలిగా ఉంది" అంది సుజాత.

---

## ఆ శ

పుత్తడి బొమ్మకు జన్మ యిచ్చి
పదునెనిమిదేళ్ళు పెంచి
వరాన్వేషణలో తిరిగి
వరకట్నమిచ్చే ఆశ తరిగి
అరుచెప్పులు అరిగినా
ఆశ కనరాదు ఓ తండ్రికి!

అష్టకష్టాలు పడి
కష్టనష్టాలు భరించి
డిగ్రీని సంపాదించి
డిగ్నిటిని చంపుకొని
ఆకలి తీర్చుకుందామన్నా
ఆశ కనరాదు ఓ నిరుద్యోగికి!

—"విశ్వశ్రీ"

అతి ... ఘోంణి ని మళ్ళించాలని.

'నిజమే సుమా నేను మరిచేపోయాను. పద భోంచేద్దాం వడ్డించు' అంటూ వెళ్ళాడు

రావాల్సిన డబ్బు చేతికి రాగానే తాము మొదట వేసుకున్న పథకం ప్రకారంగా చిన్నా పెద్దా అప్పులన్నీ తీర్చేసుకున్నారు. అప్పులు పోగా చేతిలో ఓ నలభై రూపాయిలు మిగిలాయి సుధాకర్‌కి. వాటితో భార్యకి ఎలాగైనా ఓ చీరె కొనాలనుకున్నాడు సుధాకర్. కాని అతని ప్రయత్నాన్ని ... లోనే తుంచివేసింది సుజాత. "అబ్బబ్బా! మీరెంత సేపూ నా చీరెలగొడవే కానికాస్త ... విషయమేమైనా ఆలోచిస్తున్నారా? నాకిప్పుడు చీరెలంతగా అవసరంలేదు. కాని ఆ డబ్బుతో ఓ రెయిన్ కోటు కొనండి. వేళకాని వేళ వాన వస్తుంది. డ్యూటికి వెళ్ళాలన్నా మరే దైనా అవసరానికి బయటికి వెళ్ళాలన్నా ఆలోచన ఉండదు' అంది. భార్య మాటల్ని సాంతం విన్నాక కాదనలేక పోయాడు సుధాకర్. కాని అతని మనస్సులో తిరిగి ఏకైక ఆలోచన మిగిలింది. అదే కనీసం చేతులో డబ్బున్నప్పుడైనా శ్రీమతికి "ఒక్కచీరె" కొనలేక పోయానని. అతని ఆలోచనలు మళ్ళించాలని సుజాత "ఏమండోయ్ ఎందుకంత ఆలోచన కానీ పై నెల ఎలాగు మీకు ఖర్చు తప్పదూ" అంది జోస్యం తెలిసినట్లుగా.

"అంటే" అన్నాడు అర్థం కాని సుధాకర్.

"మరేం లేదండి శ్రావణమాసం వస్తుందిగా. వరలక్ష్మీ వ్రతం నోము నోచు కోడానికి ఓ కొత్తకోక కావాలి" అంది "ఓ తప్పకుండా కొనుక్కో నీ కేది నచ్చు తుందో అది' అన్నాడు సుధాకర్ అభయ మిచ్చినట్లుగా. ఆషాఢమాసం అమ్మాయిని పుట్టింటికి తీసుకొని వెళ్ళడానికి వచ్చారు. సుజాత నాన్నగారు. భార్యని పుట్టింటికి పంపిస్తూ బెంబేలెత్తిపోయాడు సుధాకర్. తన సహచర్యంతో అతన్నంగా ఆకట్టు కొందామె. ఎలాగైతే నేమి ఆషాఢం గడిచి శ్రావణం ప్రవేశించింది. కాని చిన్న పెద్ద ఖర్చులన్నీ పోగా శ్రీమతికి చీరె కొనడానికి శ్రీవారి వద్ద డబ్బు మిగల్లేదు. అతని అవస్థ కనిపెట్టి 'పోనిద్దురూ ఈ సారెప్పుడైనా కొనుక్కో వచ్చులెండి" అని ఊరడించింది సుజాత.

భార్య లేకపోవడంతో వంటరితనం వల్ల సినిమాలు, షికార్లు, హోటళ్ళు ఎక్కువై పోయి జల్సాగా డబ్బు ఖర్చు పెట్టేశాడు సుధాకర్, శ్రీమతికి చీరె కొనాలన్న సంగతి మరచి

సుజాతను తీసుకువచ్చేక గుర్తువచ్చింది శ్రావణమాసం. సుజాత చీరె విషయం అయ్యగారికి. జేబు తడిమాడు. డబ్బు లేదు.

★

---

## క్షయ వ్యాధికి కొత్త మందు

అన్ని రకాల క్షయ వ్యాధిని నయం చేసే ఒక కొత్త మందును సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. దాని పేరు స్ట్రెప్టో సల్ఫ్యూనైడ్. ఈ కొత్త మందు వల్ల గొప్ప లాభాలున్నాయి. ఇది క్షయ వ్యాధి కారకములైన వివిధ రకాల బీజాణువులను అత్యంత సమర్థవంతంగా రూపుమాపగలదు. ఇప్పుడు వాడబడే స్ట్రెప్టో మైసిన్‌కంటె యిది చాలా శక్తివంతమయినది. దీనిని కండరాలలోకి ఇంజక్షను చేయవచ్చు, పీల్చవచ్చు.